ChimataMusic.com
Patha Patala Parnasala

# ఏ వసంతమిది.. ఎవరి సొంతమిది

చిత్రం: మోసగాడు (1980)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత:

---

పల్లవి:

హ హ హా.. ఆ..హా హా హ

హు హు హూ.. హూ హు హు

ఏ వసంతమిది.. ఎవరి సొంతమిది

ఏ వసంతమిది.. ఎవరి సొంతమిది

ఎన్నో ఋతువుల రాగాలు.. ఎదలో ప్రేయసి అందాలు

ఎన్నో ఋతువుల రాగాలు.. ఎదలో ప్రేయసి అందాలు

ChimataMusic.com
Patha Patala Parnasala

ఏ వసంతమిది.. ఎవరి సొంతమిది

ఏ వసంతమిది.. ఎవరి సొంతమిది

ఎన్నో ఋతువుల అందాలు.. ఎదలో ప్రేమ సరాగాలు

ఎన్నో ఋతువుల అందాలు.. ఎదలో ప్రేమ సరాగాలు

చరణం 1:

ఆమని చీరలు చుట్టుకుని.. కౌగిలి ఇల్లుగ కట్టుకుని

శారద రాత్రుల జాబిలి మల్లెలు పగలే సిగలో పెట్టుకుని

చిరు చిరు నవ్వుల పువ్వుల మీద సీతాకోకచిలకల్లాగా

చిరు చిరు నవ్వుల పువ్వుల మీద సీతాకోకచిలకల్లాగా

ఉయ్యాలూగే వయ్యారంలో.. సయ్యాటాడే శృంగారంలో

ఏ వసంతమిది..

ఎవరి సొంతమిది

ఏ వసంతమిది.. ఎవరి సొంతమిది

ఎన్నో ఋతువుల అందాలు.. ఎదలో ప్రేమ సరాగాలు

ఎన్నో ఋతువుల రాగాలు.. ఎదలో ప్రేయసి అందాలు

చరణం 2:

వేసవి గాడ్పులు తట్టుకుని.. ప్రేమని పేరుగ పెట్టుకుని

శ్రావణ సంధ్యల తొలకరి మెరుపులు పువ్వులుగా నను చుట్టుకుని

జిలిబిలి సిగ్గుల ముగ్గుల మీద జీరాడే నీ తళుకుల్లాగా

జిలిబిలి సిగ్గుల ముగ్గుల మీద జీరాడే నీ తళుకుల్లాగా

ఋతువేదైనా అనురాగంలో.. ఎన్నడు వీడని అనుబంధంలో

ChimataMusic.com
Patha Patala Parnasala

ఏ వసంతమిది..

ఎవరి సొంతమిది

ఏ వసంతమిది.. ఎవరి సొంతమిది

ఎన్నో ఋతువుల రాగాలు.. ఎదలో ప్రేయసి అందాలు

ఎన్నో ఋతువుల అందాలు.. ఎదలో ప్రేమ సరాగాలు